క్లుప్తంగా

వంద రోజుల పని కల్పించాలి



మాట్లాడుతున్న పీడీ శ్రీనివాసప్రసాద్

గూడూరురూరల్: గ్రామాలలో జాబ్ కార్డు లున్న వారికి వంద రోజులు పని కల్పించాలని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం డివిజన్‌లోని అన్ని మండలాల ఉపాధి ఏపీఓలు, క్షేత్ర సహాయకులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పని కావాలని కోరిన ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డులు అందించి ఉపాధి కల్పించాలన్నారు. ఎక్కడా కూడా అలసత్వం ఉండకూడదని హెచ్చరించారు. సోషల్ ఆడిట్ బృందాల తనిఖీలో అవకతవకలు జరిగినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఇంకుడు గుంతల తవ్వకానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఏపీడీ వరప్రసాద్, ఎంపీడీఓ వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

రెయిలింగ్‌ను ఢీకొన్న లారీ



రెయిలింగ్‌ను ఢీకొని ఆగిపోయిన లారీ

దొరవారిసత్రం: డ్రైవర్ కునుకు తీయడంతో సేఫ్టీ రెయిలింగ్‌ను లారీ ఢీకొన్న ఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. చెన్నై నుంచి నెల్లూరుకు బయల్దేరిన లారీ బ్రిడ్జి వద్దకు వచ్చే సరికి డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతో అదుపు తప్పింది. బ్రిడ్జికి ఓ వైపు ఉన్న సేఫ్టీ రెయిలింగ్‌ను ఢీకొట్టి లారీ ఆగిపోయింది. అయితే ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. గత నెల నుంచి ఇప్పటి వరకు నాలుగు సార్లు ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకోవడం గమనార్హం.

కుష్టువ్యాధిపై విద్యార్థులకు అవగాహన



రాపూరులో అవగాహన కల్పిస్తున్న అధికారులు

రాపూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. డీపీఎంవో మోహన్‌రావు మాట్లాడుతూ శరీరంపై స్పర్శలేని, రాగి మచ్చలు, పొడలు రావడం, చేతులు, పాదాలు తిమ్మెర్లు ఎక్కడం తదితర లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో వేపినాపి పీహెచ్‌సీ వైద్యులు సుదర్శనమ్మ, ఇన్‌చార్జి హెచ్‌ఎం బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

రూ.80 లక్షలతో ఆలయ పునర్నిర్మాణం



ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దేవదాయ శాఖ ఏఈ, ఆలయ చైర్మన్‌లు

నాయుడుపేటటౌన్: మండల పరిధిలోని మేనకూరులో శిథిలావస్థకు చేరిన శ్రీఆనందవల్లి, అగస్త్యేశ్వరస్వామి ఆలయాన్ని పునర్ నిర్మిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నల్లు కస్తూరయ్య తెలిపారు. దేవదాయ శాఖకు చెందిన ఏఈ ఆనంద్‌తో కలసి గ్రామంలో జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ చరిత్రాత్మక ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో దేవదాయ శాఖ నుంచి రూ.80 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఆ నిధులతో ప్రస్తుతం పునర్నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు.

కండలేరులో 11.212 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 11.212 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ స్లూయిజ్‌కు 10 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి



పెద్ద మస్తాన్ (ఫైల్)

వెంకటగిరి రూరల్: మండలంలోని అమ్మపాళెం మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు తుమ్మూరు పెద్ద మస్తాన్‌రెడ్డి గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయన కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి తిరుపతిలోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించి గురువారం మృతి చెందారు. ఆయనకు పలువురు నాయకులు నివాళులర్పించారు.

సంక్షేమానికి చిరునామా జగన్

చిల్లకూరు: రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, సంక్షేమానికి చిరునామాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. గురువారం మండలంలోని కడివేడు సచివాలయంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. గత టీడీపీ పాలనలో సంక్షేమ పథకాల కోసం జనం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కనీసం పింఛన్ కూడా అర్హులకు అందేది కాదని విమర్శించారు. అలాంటి పరిస్థితి నుంచి నేడు అర్హులకు పారదర్శకంగా పథకాల లబ్ధి అందుతోందని తెలిపారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగాలంటే జగనమోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, వలంటీర్లుకు కిట్లను అందజేశారు. జెడ్పీ టీసీ సభ్యుడు మన్నెం శీనయ్య, వైస్ ఎంపీపీ చెంగయ్య, సర్పంచులు జి.సుమలత, కె.వెంకటమ్మ, ఎంపీటీసీలు శైలజ, జానకీరామ, జేసీఎస్ కన్వీనర్ మనోజ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



చిల్లకూరు: వలంటీర్లకు కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

జగన్‌కే ప్రజల మద్దతు

కోట: ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. గురువారం మండలంలోని కేసవరంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. రాత్రి పల్లెనిద్ర చేశారు. స్థానికులతో మాట్లాడి గ్రామ సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు సంపత్‌కుమార్‌రెడ్డి, గురుస్వామి, ప్రసాద్, రమణయ్య, రఘురామయ్య,సుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగనన్నదే

వెంకటగిరి రూరల్ : ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆయన గురువారం పెట్లూరులో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పథకాల బోర్డు, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. జేసీఎస్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ ఈరి పెంచలయ్య, సర్పంచ్ కాల్తిరెడ్డి శ్రీశబరి, సక్కుబాయమ్మ, కంచి గురుప్రసాద్, వెంకటస్వామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వెంకటగిరి పట్టణంలో...

వెంకటగిరి రాణిపేట 5వ సచివాలయంలో వైఎస్సార్‌సీపీ నేతలు ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కాభానుప్రియ, పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీ బాబు, జేసీఎస్ కన్వీనర్ పులిప్రసాద్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతుశారద, వైస్ చైర్మన్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత సీఎం జగన్

సైదాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల కోసం అనేక పథకాలు అమలు చేస్తూ సంక్షేమ ప్రదాతగా నిలిచారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం రవికుమార్ తెలిపారు. ఆయన గురువారం ఊటుకూరు సర్పంచ్ పెంచలయ్య అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం చేపట్టారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. జెండాను ఎగురవేశారు. వలంటీర్లకు కిట్లు అందజేశారు. వైస్ ఎంపీపీ తిరకాల భాస్కర్, జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసులురాజు, సొసైటీ అధ్యక్షుడు గోగినేని శివకుమార్, నేతలు రామ్‌గోపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఎస్ చంద్రశేఖర్ గౌడ్, అంకయ్య, సుబ్బారావు షాకీర్, శివ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో సంక్షేమ ఫలాలు

రాపూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాయని జేసీఎస్ కన్వీనర్ లక్ష్మీనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి తెలిపారు. రాపూరు మండలం సిద్ధవరం గ్రామంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక సచివాలయంలో వలంటీర్లకు కిట్లు పంపిణీ చేసి, పార్టీ జెండాను ఎగురవేశారు. వైస్ ఎంపీపీ పోలంరెడ్డి పెంచలరెడ్డి, ఎంపీటీసీ బుజ్జిరెడ్డి, నాయకులు కలపాటి మధుసూదన్‌రెడ్డి, క య్యూరు శంకరరెడ్డి, పరంధామిరెడ్డి, సిద్ధవరం సర్పంచ్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి

దక్కిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి సాధించారని ఎంపీపీ గోను రాజశేఖర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వారు గురువారం లింగసముద్రం సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల మాజీ కన్వీనర్ డి.రవీంద్రారెడ్డి, ఎం.నారాయణరెడ్డి, ఎంపీటీసీ ఎస్.కోటేశ్వరయ్య, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, రమణయ్య నాయుడు, కోటయ్యనాయుడు, గోవర్ధన్ నాయుడు, సుధాకర్, రాజయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు

వాకాడు : సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థలతో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొండాపురం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. జగన్‌తోనే రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని కోరారు. నవరత్న పథకాల లబ్ధితో ప్రతి ఇంటి ఆనందాలు నిండుతున్నాయని తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణ, వాకాటి నాగభూషణమ్మ, నాయకులు కొడవలూరు దామోదర్‌రెడ్డి, సుధాకర్‌నాయుడు, వెంకటయ్య, జనార్దన్ రెడ్డి, రవీంద్ర, అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు

బాలాయపల్లి(దక్కిలి): గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థల ద్వారా పార్టీలకతీతంగా ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బాబి చౌదరి తెలిపారు. వారు గురువారం కాట్రగుంట సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. వలంటీర్లకు మా నమ్మకం నీవే జగన్ కిట్లను అందజేశారు. జి.రామ్మూర్తి, చంద్రబాబు, శంకరయ్య, రామయ్య, ఎస్.సురేష్, సొసైటీ అధ్యక్షులు రంగనాథం, వెంకటరమణారెడ్డి, గోపాల్ యాదవ్, రాజారెడ్డి, శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వెంకటగిరి రూరల్ : కిట్లను అందజేస్తున్న శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు



రాపూరు: సిద్ధవరంలో జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



సైదాపురం: కిట్ అందజేస్తున్న నాయకులు



దక్కిలి: కాట్రగుంటలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ,నాయకులు



దక్కిలి: లింగసముద్రం సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



వాకాడు: పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రూ. 22 కోట్లతో వంద పడకల ఆస్పత్రి



ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరురూరల్ : రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారని, గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని ఉన్నత ప్రమాణాలతో జిల్లా స్థాయిగా తీర్చిదిద్దేలా రూ.22 కోట్లు మంజూరు చేశారని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఆస్పత్రి పనులను గురువారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే నెల్లూరు, తిరుపతి ప్రాంతాలకు వెళ్లాల్సి అవసరం ఉండదని తెలిపారు. కందలి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, ముప్పాళ్ల చంద్రమోహన్‌రెడ్డి, సుమన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం ఎమ్మెల్యే బహుమతులు అందించారు. క్రీడాకారులకు ఇటీవల ఎమ్మెల్యే సొంత నిధులతో రూ.50 వేల విలువ చేసే క్రికెట్ కిట్టును అందించారు. దీంతో వరప్రసాద్‌రావు పేరుతో క్రికెట్ అసోసియేషన్ సభ్యులు హగ్గయ్య ఆద్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా మైదానంలో మౌలిక వసతులు, చిన్న పిల్లలకు స్కేటింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

నూతన ఆలయంలో ప్రత్యేక పూజలు

దొరవారిసత్రం: వేలికాడు గ్రామం పరిధిలోని ఎస్సీ కాలనీలో టీటీడీ సహకారంతో శ్రీవాణి ట్రస్ట్ సౌజన్యంతో సుమారు రూ.10లక్షలు వెచ్చించి నిర్మించిన నూతన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం విగ్రహ ప్రతిష్టాపనోత్సవం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు





కల్యాణ వేంకటేశ్వర స్వామికి కుంభాభిషేక పూజలు, కలశ పూజలు చేస్తున్న వేదపండితులు

నాయుడుపేటటౌన్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత షణ్ముగ సుబ్రహ్మణేశ్వరస్వామి స్కంధషష్టి ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ఉదయం అమ్మవార్లకు పంచామృతాభిషేకాలు, అష్టోత్తర శతనామ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి స్వామివారి నగరోత్సవాన్ని బాణాసంచా వేడుకలు, మంగళ వాయిద్యాల నడుమ పట్టణ పురవీధుల్లో ఘనంగా చేపట్టారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చదలవాడ మోహన్‌కృష్ణ శర్మ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆలయ అధ్యక్షుడు రవికుమార్‌శర్మ, ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు.

కుంభాభిషేకం ప్రారంభం

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీవ్యూహలక్ష్మీ సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేక వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆలయం వద్ద కలశాలు ప్రతిష్ఠించి ప్రత్యేక హోమపూజలు చేశారు. శనివారం ఆలయంలో స్వామి, అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్టాపనోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

జగనన్నతోనే సంక్షేమం సాధ్యం



పెళ్లకూరు: జెండాను ఎగురవేస్తున్న నాయకులు



సూళ్లూరుపేట రూరల్: పథకాల బోర్డు ఆవిష్కరణ

సూళ్లూరుపేట రూరల్: అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ అల్లూరు అనిల్ కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కోటపోలూరు -1 సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి జగనన్నే ఎందుకు కావాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమతం అరుణ, ఎంపీటీసీ సభ్యులు సత్యవతి పాల్గొన్నారు.

కర్రబల్లవోలులో..

ఓజిలి: మండలంలోని కర్రబల్లవోలు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎంపీడీఓ రజనీకాంత్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఎంపీపీ అరుణారెడ్డి, వైస్ ఎంపీపీ ప్రసాద్‌నాయుడు, మండల కన్వీనర్ హరనాథ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, సర్పంచ్‌లు సురేష్‌రెడ్డి, వసంతమ్మ, ఉమామహేశ్వరీ, ఈఓపీఆర్డీ మోహన్, నాయకులు పాల్గొన్నారు.

కాదలూరులో..

తడ: కాదలూరులో నిర్వహించిన కార్యక్రమంలో పథకాల బోర్డును ఎంపీడీఓ ఆమోసుబాబు ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేశారు. పార్టీ మండల కన్వీనరన్ కే. ఆర్ముగం, జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్‌కే. సుందర్‌రెడ్డి, నాయకులు మునీష్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, గోకుల్, మురుగన్, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కలవకూరులో..

పెళ్లకూరు: మండలంలోని కలవకూరు గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షుడు పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. స్థానిక నాయకులతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంఈవో శంకరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరత్నం, జేసీఎస్ కన్వీనర్ రఘునాయుడు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో..

నాయుడుపేటటౌన్: మున్సిపల్ పరిధిలోని భూపయ్య కాలనీలో చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డితో కలసి సంక్షేమ పథకాల బోర్డును, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం సమీపంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జేసీఎస్ చైర్మన్ సీహెచ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

పోలిరెడ్డిపాళెంలో..

దొరవారిసత్రం: పోలిరెడ్డిపాళెంలో సర్పంచ్ కన్నెమ్మ ఆధ్వర్యంలో పథకాల బోర్డును ప్రారంభించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఘురామయ్య, పంచాయతీ కార్యదర్శి మునికృష్ణ పాల్గొన్నారు.

జువ్వలపాళెంలో

నాయుడుపేట: మండల పరిధిలోని జువ్వలపాళెంలో పథకాల బోర్డును,పార్టీ జెండాను వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి ఆవిష్కరించారు. రూరల్ జేసీఎస్ కన్వీనర్ కిషోర్ యాదవ్, ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ టీ రమణయ్య,నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్ర ప్రగతికి సంబంధించి బుక్‌లెట్‌లను అందించారు.



ఓజిలి: ప్రచార బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



తడ: బుక్‌లెట్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు



నాయుడుపేట: జెండా ఆవిష్కరణ



దొరవారిసత్రం: బుక్‌లెట్‌ల అందజేత



నాయుడుపేట: ఇంటింటి ప్రచారంలో నాయకులు

ఉద్యోగులకు సన్మానం



దక్కిలి: ఉద్యోగులను సన్మానిస్తున్న ఎంఈఓలు, ఎంపీపీ

దక్కిలి: స్థానిక ఎమ్మార్సీలో ఎంఐఎస్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తూ నెల్లూరుకు బదిలీ అయిన ద్రోణావతి, భవిత కేంద్రంలో ఐఈఆర్టీగా పని చేస్తూ ఓజిలి మండలానికి బదిలీ అయిన శ్రీనివాసులును గురువారం ఉపాధ్యాయులు, సీఆర్పీలు ఘనంగా సన్మానించారు. ఎంఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ద్రోణావతి విధుల్లో అంకితభావంతో పని చేశారని తెలిపారు. ఐఈఆర్టీ శ్రీనివాసులు ఐదేళ్లుగా ప్రత్యేక అవసరాల పిల్లలకు విశేష సేవలు అందించారని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోను రాజశేఖర్, ఎంఈవో-2, జగదీష్‌బాబు, మండల పరిషత్ సూపరిండెంటెంట్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

నేదురుమల్లి కృషితోనే వెంకటగిరి అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు

సైదాపురం(వెంకటగిరి) : మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి హయాంలోనే వెంకటగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని ఆర్టీసీ రీజనల్ కమిటీ మాజీ చైర్మన్ చెలికం శంకర్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం నేదురుమల్లి నివాసంలోని ఎన్‌జేఆర్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వ్యాఖ్యలను ఖండించారు. వెంకటగిరి పరిసర ప్రాంతాల్లో 3 వేల మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారని తెలిపారు. మెట్ట ప్రాంతాలైన వెంకటగిరి, రాపూరు, ఉదయగిరి మండలాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు. జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ మాట్లాడుతూ వెంకటగిరిలో 9వ బెటాలియన్, ఐఐహెచ్‌టీ, గురుకుల పాఠశాల, కేంద్రీయ విద్యాలయం తదితరాలు నేదురుమల్లి హయాంలోనే వచ్చాయన్నారు. నేదురుమల్లి రాజ్యలక్ష్మి మంత్రిగా ఉన్న సమయంలో వెంకటగిరి ప్రజల దాహార్తిని తీర్చడానికి సమ్మర్ స్టోరేజ్‌ని ఏర్పాటు చేసినట్టు గుర్తుచేశారు. కురుగొండ్ల రామకృష్ణ పనులు చేయకపోయినా చేసినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. నీరు-చెట్టు పథకం కింద కైవల్యా నది పూడిక తీత పనుల్లో రూ.5 కోట్లు నిధులు స్వాహాకు ప్రయత్నించారని, దాన్ని గతంలో వైఎస్సార్ సీపీ అడ్డుకుందని గుర్తుచేశారు. వెంకటగిరి పోలేరమ్మ తల్లి జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించడంలో నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య, జేసీఎస్ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, నేతలు చింతపట్ల మురళీ, పూజారి శ్రీను, యస్దాని, కల్లు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రపై కార్యదర్శులకు శిక్షణ



శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు

చిల్లకూరు : ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల నిర్వహణపై మండలంలోని 17 సచివాలయాల్లోని 117 మంది వలంటీర్లకు, పంచాయితీ కార్యదర్శులకు వ్యాయామ ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చారు. గురువారం స్థానిక జెడ్పీ హైస్కూల్ మైదానంలో జరిగిన ఈకార్యక్రమంలో క్రీడా పోటీల మండల కో–ఆర్డినేటర్, పీడీ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే క్రమంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో 17 సంవత్సరాలు పైబడిన వారు పాల్గొనవచ్చని తెలిపారు. హెచ్‌ఎం కోదండరామ్, మండలంలోని అన్ని పాఠశాలలో పీడీలు, పీఈటీలు, మస్తాన్‌బీ, కామేశ్వరి, విజయ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో జిల్లా క్రీడాకారులకు పతకాలు



పతకాలు అందుకున్న క్రీడాకారులు

తిరుపతి కల్చరల్: విశాఖపట్నంలో ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు జరిగిన ఏడో ఎలైట్ బాక్సింగ్ స్టేట్ ఛాంపియన్‌షిప్ పోటీలలో తిరుపతి జిల్లా క్రీడాకారులు పతకాలు కైవసం చేసుకున్నారు. తిరుపతికి చెందిన కె.శోభ 52 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. 52 నుంచి 54 కేజీల విభాగంలో పి.బేబీక బ్రాంజ్ మెడల్, బాలికల 63–66 కేజీల విభాగంలో ఎస్.సుప్రియ కాంస్య పతకం సాధించారు. అలాగే 57 నుంచి 60 కేజీల బాలుర విభాగంలో పి.బాలాజీ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వై.ప్రవీణ్, శ్రీధర్ క్రీడాకారులను అభినందించారు.